వయోధిక పాత్రికేయులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీనియర్ జర్నలిస్టులు

నాంపల్లి: వయోధిక పాత్రికేయులకు పెన్షన్ సౌకర్యం కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం సీనియర్ జర్నలిస్టులు మాసబ్‌ట్యాంక్‌లోని రాష్ట్ర సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ సీహెచ్.ప్రియాంకను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఇతర రాష్ట్రాల్లో జర్నలిస్టులకు ఇస్తున్న పెన్షన్ ఇతర సదుపాయాల గురించి వివరించారు. ఆయా రాష్ట్రాల్లో అమలవుతున్న ప్రభుత్వ ఉత్తర్వుల ప్రతులను ఆమెకు అందజేశారు. వినతి పత్రాన్ని స్వీకరించిన కమిషనర్ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఫాజిల్, శ్రీనివాస్‌రెడ్డి, వేణుగోపాల్, నందిరాజు రాధాకృష్ణ, మల్లన్న, మధు వాకిటి పాల్గొన్నారు.

క్రమశిక్షణతోనే ఉజ్వల భవిష్యత్తు



ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఏసీపీ సయ్యద్ ఫయాజ్ తదితరులు

గోల్కొండ: క్రమశిక్షణతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని టోలిచౌకి డివిజన్ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ అన్నారు. మంగళవారం టోలిచౌకి వీనస్ హైస్కూల్‌లో జరిగిన విద్యార్థుల ప్రమాణస్వీకారోత్సవానికి హాజరై విద్యార్థులతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులు శాస్త్ర సాంకేతిక విషయాలపై అవగాహన ఏర్పర్చుకుంటున్నారన్నారు. ఓ వైపు చదువులో విశేష ప్రతిభకనబరుస్తునే మరో వైపు టీం, వ్యక్తిగత క్రీడల్లో సైతం సత్తాచాటుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టోలిచౌకి ఇన్‌స్పెక్టర్ ఎల్.రమేష్‌నాయక్, వీనస్ విద్యా సంస్థల కరస్పాండెంట్ మహ్మద్ హిదాయత్ అలీఖాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

'పురస్కారాలు బాధ్యతను పెంచుతాయి'



శివ భార్గవ శర్మకు పురస్కారాన్ని అందజేస్తున్న దైవాజ్ఞ శర్మ తదితరులు

గన్‌ఫౌండ్రీ: ప్రముఖ పురోహితులు మర్తి తులసి శివ భార్గవ శర్మ పురోహిత వైదిక రత్న పురస్కారాన్ని అందుకున్నారు. ఆదర్శ కళా నిలయం సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. భారతీయ శాస్త్రీయ నృత్య నీరజనంలో భాగంగా ఆయనకు పురస్కారాన్ని సరస్వతి ఉపాసకులు దైవాజ్ఞశర్మ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన సేవలను గుర్తించి బిరుదును ఇవ్వడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ బిరుదు తనపై బాధ్యతలను పెంచిందని, తనకు పురస్కారాన్ని అందజేసిన కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

అవార్డుల ప్రదానం



అవార్డులు అందజేస్తున్న ఇందుజారెడ్డి

గన్‌ఫౌండ్రీ: వివిధ రంగాల్లో రాణిస్తున్న ప్రతిభావంతులను గుర్తించి గౌరవించుకోవడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గడ్డం ఇందుజారెడ్డి అన్నారు. మంగళవారం ఆదర్శనగర్‌లోని బిర్లా సైన్స్ ఆడిటోరియంలో సరస్వతి సర్వీసెస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలువురికి మైల్‌స్టోన్ అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..సమాజ హితం కోసం పనిచేసే వారి సేవలను గుర్తించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకురాలు బోగి సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

హరనాథ్‌కు ఉత్తమ కవితా పురస్కారం



ఉత్తమ కవితా పురస్కారం అందుకుంటున్న హరనాథ్

చాంద్రాయణగుట్ట: జాతీయ స్థాయి వచనా కవితలకు గాను పాతబస్తీకి చెందిన కవి డాక్టర్ కొరుప్రోలు హరనాథ్‌కు ఉత్తమ కవితా పురస్కారం లభించింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన కార్యక్రమంలో కృష్ణా జిల్లా మాజీ కలెక్టర్ ఎం.డి. ఇంతియాజ్, డిప్యూటీ కలెక్టర్ కొమ్మెర్ల కృష్ణవేణి చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. 44 ఏళ్లుగా ఈ రంగంలో కొనసాగుతుండడంపై వక్తలు అభినందనలు తెలియజేశారని ఆయన పేర్కొన్నారు. దాదాపు 360 మంది కవులు పాల్గొన్న వచన కవితా పోటీల్లో ఒకరు అత్యుత్తమ, 10 మంది ఉత్తమ కవితా పురస్కారాలకు ఎంపికయ్యారన్నారు.



మెహిదీపట్నంలోని లక్ష్మీ శ్రీ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్‌లో..



కుల్సుంగూడ పోచమ్మ గల్లీలోని శ్రీ గజానన ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



మహేష్‌నగర్‌లో..



బేగంబజార్‌లో..కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్, పప్పు మాత్రే



ఏఎన్‌హెచ్ అపార్ట్‌మెంట్‌లో.. ఆర్టీఏ యాక్టివిస్ట్ అజిత్ ఇందుజ



బాల గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

గోషామహల్‌లో..ఎమ్మెల్యే రాజాసింగ్, ఆల పురుషోత్తమ్‌రావు



హనుమాన్ టేక్డీలో..నేషనల్ అథ్లెట్ క్రీడాకారిణి సరస్వతి, రాధాకృష్ణ, మెహత, యోగేశ్వర్

పార్వతీ పుత్రా.. ప్రణామం

వినాయక నవరాత్రి ఉత్సవాలు చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. మంగళవారం పలు ప్రాంతాల్లోని గణనాథుడి మండపాల వద్ద అన్నదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు ఆయా మండపాల్లోని గణనాథులను దర్శించుకొని పూజలు చేశారు. పలు ప్రాంతాల్లో గణేషుడి నిమజ్జనాలను సందడిగా నిర్వహించారు.

– చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల బృందం



బేగంబజార్‌లో శాలిని అండ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో..



భారత నవయుగ కమిటీ ఆధ్వర్యంలో..



అశోక్‌బజార్‌లో శక్తి సింగ్, ఆదిత్య



ఫీల్‌ఖానా ఆర్యన్ స్పోర్ట్స్ గణనాథుడికి వేణుగోపాల్, ఉపేందర్ యాదవ్ పూజలు



నాంపల్లి తివారీ గల్లీలో..



ఇమాంపురాలో..కార్పొరేటర్ బోయిని దర్శన్, మదిర సత్యనారాయణ తదితరులు



జియాగూడ భరత్‌నగర్ యూత్ అసోసియేషన్‌లో..



రాజ్‌పాల్‌నగర్ వానర సేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గోల్డ్ గణేష్



చుడిబజార్‌లో దినేష్ యాదవ్, గడ్డం శ్రీనివాస్ యాదవ్



కార్వాన్‌లో.. బీజేపీ నాయకులు ఉమామహేందర్, అమర్‌సింగ్ తదితరులు



హయిర్ యూత్ గణేష్ మండపంలో.. ముత్యాల గోవిందరాజ్, శంకర్‌లాల్ హాయిర్



అంజికానగర్‌లో...

రంగీస్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో.. బజరంగ్ గోప్, విజయశంకర్ చౌదరి తదితరులు



రూ.51 వేలకు లడ్డూను దక్కించుకున్న దర్శనం ధీరజ్, ప్రవళ్లిక చందర్



గుడిమల్కాపూర్‌లో.. దేవర వంశీ తదితరులు



కుమ్మరివాడి శ్రీ తికల చక్రధారి భజన మండలి ఆధ్వర్యంలో..



కోలాటం ఆడుతున్న సరస్వతి విద్యానికేతన్ విద్యార్థినులు, డైరెక్టర్ బాల్‌రాజ్ కావలే



డబుల్ బెడ్ రూమ్ వినాయకుని విగ్రహం వద్ద..



టోలిచౌకి హనుమాన్ మందిర్‌లో..



ఛత్రినాక మిత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో..



గాంధీనగర్ నుంచి నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు



గుడిమల్కాపూర్ అమర్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

'తెలంగాణలో కాంగ్రెస్‌కు తిరుగులేదు'

గోల్కొండ: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని మంత్రి జి.వివేక్ అన్నారు. మంగళవారం షేక్‌పేట్‌లోని సాయిబాబా ఆలయం చౌరస్తా వద్ద జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం తెలంగాణలో అమలులో ఉన్న సంక్షేమ పథకాలు దేశంలోని మరే రాష్ట్రంలో లేవన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సమర్థపాలనలో మైనార్టీ, దళితులే కాకుండా బీసీలకు కూడా సమన్యాయం జరుగుతుందన్నారు. షేక్‌పేట్ డివిజన్‌కు చెందిన సమస్యలను కూడా పరిష్కరించేందుకు తాను సిద్ధంగా ఉన్నానన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి జరిగే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అజారుద్దీన్, షేక్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు డి.సత్యనారాయణ, నిజాముద్దీన్, టి.రాజు, దయానంద్ తదితరులున్నారు.



మాట్లాడుతున్న మంత్రి వివేక్

'వర్గీకరణ చట్టం వల్ల మాలలకు అన్యాయం'



సుల్తాన్‌బజార్: ఎస్సీ వర్గీకరణ చట్టం 99వ జీఓతో ఎస్సీలలోని 58 కులాలు పూర్తిగా అన్యాయానికి గురవుతున్నాయని ఈ సమస్య వల్ల మాలల భవిష్యత్తు నాశనం కాకుండా చూడాలని రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ మందాల భాస్కర్, గ్రేటర్ హైదరాబాద్ మాల సంఘాల జేఏసీ చైర్మన్ బేర బాలకిషన్ కోరారు. ఈ మేరకు మంగళవారం పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యా సంస్థల్లో వర్గీకరణ చట్టం వల్ల ఎంబీబీఎస్, పీహెచ్‌డీ, బీఈడీ, లా, అడ్మిషన్లలో ఎస్సీలలోని 58 కులాల విద్యార్థులకు తీరని అన్యాయం జరిగిందని వారు మహేష్‌కుమార్ గౌడ్‌కు వివరించారు. చెరకు రాంచందర్, మాదాసు రాహుల్, డాక్టర్ వీరస్వామి, మాల విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

గోల్కొండలో సీపీ పర్యటన



రాజువస్తాద్, ఆబేద్‌లతో నగర కొత్వాల్ సీవీ ఆనంద్

గోల్కొండ: నగరంలో ప్రస్తుతం హిందూ ముస్లింల పండుగలతో ఆధ్యాత్మిక వాతావరణంలో విరజిల్లుతుందని నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ అన్నారు. మంగళవారం ఆయన గోల్కొండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఆయన గోల్కొండ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిలాద్-ఉన్-నబీ ఓవైపు వినాయక ఉత్సవాలు మరో వైపు జోరుగా కొనసాగుతున్నాయన్నారు. అయితే ఇరు వర్గాల ప్రజలు ఎంతో సమ్యమనంతో వ్యవహరిస్తూ పండుగలను ప్రశాంతంగా నిర్వహించుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ ఎస్.రాజువస్తాద్, అధ్యక్షుడు ఆబిద్, కార్యదర్శి ఇలియాస్ అలీ, సభ్యులు మహ్మద్ షానవాజ్‌ఖాన్, నర్సింహులు, వీఎస్ రాజు తదితరులున్నారు.

మహానేతకు ఘన నివాళి

చాంద్రాయణగుట్ట: పేద ప్రజల సంక్షేమం కోసం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ఎంతో కృషి చేశారని కాంగ్రెస్ పార్టీ చాంద్రాయణగుట్ట నియోజకవర్గం ఇన్‌చార్జి బోయ నగేష్ అన్నారు. రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా జంగమ్మెట్‌లో మంగళవారం ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ..రాజశేఖర్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశాయన్నారు. పార్టీ ఆదివాసీ విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ కె.గణేష్ రాథోడ్, సీనియర్ నాయకులు కాశమోని శ్యామ్‌రావు ముదిరాజ్, రుక్మిణి నాయక్, జి.నర్సింహా, బి.మధుసూదన్, శ్రీశైలం గౌడ్, టి.అనిల్ కుమార్, రామ్ ముదిరాజ్, మహేందర్ గౌడ్, పవన్, బబ్లూ, ప్రవీణ్, రఘువరణ్ పాల్గొన్నారు.



జంగమ్మెట్‌లో రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఫీజు పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి



ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డికి వినతి పత్రాన్ని అందజేస్తున విద్యార్థి సంఘాల నేతలు

నాంపల్లి: రాష్ట్రంలోని సాంకేతిక, వృత్తి విద్యా కళాశాలల్లో బ్లాక్ పీరియడ్(2025–28) ఫీజు పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతూ ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మంగళవారం రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్, ఫీజుల పెంపు నిర్ణయ పునర్ విచారణ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. తరగతులు ప్రారంభమైనందున పెంచిన ఫీజులు అమలు చేసినట్లయితే విద్యార్థుల తల్లిదండ్రుల మీద భారం పడుతుందని కావున ఫీజు పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దూదిమెట్ల బాలరాజుయాదవ్, సాంబశివగౌడ్, హరీష్ గౌడ్, కేతూరి వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, నీరడి సూర్యం, కరుణాకర్‌రెడ్డి, కొప్పుల రాజు, శ్రీకాంత్ గౌడ్, కాటం శివ, చరణ్ కుమార్, జూలూరి మహేష్ పాల్గొన్నారు.

ఫార్మసీ ఆఫీసర్ల నియామక ఉత్తర్వులు వెంటనే ఇవ్వాలి

సుల్తాన్‌బజార్: మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (ఎంహెచ్‌ఎస్‌ఆర్‌బి)లో ఉన్న పెండింగ్ 732 ఫార్మసీ ఆఫీసర్స్ నియామక ఉత్తర్వులు వెంటనే ఇవ్వాలని తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బత్తిని సుదర్శన్‌గౌడ్, అసోసియేట్ ప్రెసిడెంట్ జె.అశోక్ కోరారు. ఈ మేరకు మంగళవారం ఫార్మసీ ఆఫీసర్స్ సమస్యలపై వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ సర్వే సంగీత, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీంద్రనాయక్, అడిషనల్ డైరెక్టర్ శశిశ్రీలకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రిక్రూట్‌మెంట్ బోర్డులో పెండింగ్‌లో ఉన్న ఫార్మసీ ఆఫీసర్ల పోస్టుల ఫైనల్ లిస్టును వెంటనే విడుదల చేసి నియామకాలు జరపాలని వారు డిమాండ్ చేశారు. జీఓ నెంబర్ 71ను టీవీవీపీ ఉద్యోగులకు కూడా వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర లీగల్ సెల్ అడ్వైజర్ శ్యామ్‌సుందర్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ శరత్‌బాబు, యాదయ్య, శ్రీధర్‌రెడ్డి, ప్రకాష్‌రావు, పద్మజ, నారాయణ, శ్రీహరి, జంగయ్య, ఆనంద్‌కుమార్, అలేఖ్య, రాధిక, ఎల్జిబెత్ పాల్గొన్నారు.



డీహెచ్ రవీంద్రనాయక్‌ను సన్మానిస్తున్న సంఘం నాయకులు

గోషామహల్‌లో ఫ్లాగ్‌మార్చ్

అబిడ్స్: గోషామహల్ డివిజన్‌లో మంగళవారం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. సౌత్ వెస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ కృష్ణగౌడ్, గోషామహల్ ఏసీపీ సుదర్శన్, గోషామహల్, మంగళ్‌హాట్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్‌లు, మహేష్ గౌడ్, వెంకటర్‌రెడ్డితో పాటు పలువురు ఎస్ఐలు, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఫ్లాగ్‌మార్చ్ చేపట్టారు. ఆగాపురా, గోషామహల్, బోయిగూడ కమాన్, మంగళ్‌హాట్, ధూల్‌పేట్, ఎంజే బ్రిడ్జ్, ఛత్రి, బేగంబజార్‌లతో పాటు పలు ప్రాంతాల్లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించి ప్రజల్లో మనోధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ..గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు జోన్ నలుమూలలా భారీ ఎత్తున బందోబస్తు చేపడుతున్నామన్నారు.



ఫ్లాగ్‌మార్చ్‌లో అడిషనల్ డీసీపీ కృష్ణ గౌడ్, ఏసీపీ సుదర్శన్, ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, మహేష్‌గౌడ్